క్లుప్తంగా

నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం



కాటారం: కాంగ్రెస్ యూత్ విభాగం మంథని నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నికైన చీమల సందీప్‌ను శుక్రవారం మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు, కామిడి వెంకట్‌రెడ్డి, దేవేందర్, రాజు, మధూకర్‌రెడ్డి, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యశ్వంత్



టేకుమట్ల: ఇటీవల జరిగిన ఆన్‌లైన్ ఓటింగ్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన వైనాల యశ్వంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం పని చేశానని, అందుకు నన్ను గుర్తించిన యువజన నాయకులు పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో పార్టీ పటిష్టత కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పని చేస్తానని అన్నారు.

ప్రమాదవశాత్తు హార్వెస్టర్ దగ్ధం



మల్హర్: మండలంలోని మల్లారం పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు శివారులో గురువారం ఓ రైతుకు చెందిన పొలంలో హార్వెస్టర్ వరిపంట కోశాడు. మరో రైతు పొలం వద్దకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇంజన్ వేడెక్కి షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ బ్యాటరీ దగ్ధమైంది. దీంతో మంటలు భారీగా చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. దీంతో రైతులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా అది వచ్చేలోపే స్థానికులు, రైతుల సాయంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

గుడుంబా పట్టివేత

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో గుడుంబా స్థావరంపై పోలీసులు దాడి చేసి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న రాచర్ల ఆగయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

భూపాలపల్లి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లికి చెందిన జోరు రాజకుమార్, జోరు సంతోష్ అదే గ్రామానికి చెందిన పుట్ట రవీందర్‌పై దాడియత్నం చేసినందుకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 4న రాత్రి కాసింపల్లిలో పెళ్లి బరాత్ జరుగుతున్నప్పుడు రాజ్‌కుమార్, సంతోష్ పుట్ట సాగర్‌తో గొడవపడి దాడి చేస్తుండగా సాగర్ తప్పించుకొని పారిపోతాడు. ఇద్దరు కలిసి పుట్ట రవీందర్ ఇంటికి వచ్చి సాగర్‌ను ఎక్కడ ఉంచావని బెదిరించి అతనిపై కత్తితో దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. రవీందర్ మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. పెళ్లి బరాత్‌లో ఎవరైనా గొడవలు చేస్తూ అల్లర్లు కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

ఆగని బియ్యం దందా

- అలసత్వం వహిస్తున్న అధికారులు
- డీలర్ల నుంచే సేకరిస్తున్న దళారులు...



చిట్యాల మండలం చల్లగరిగె శివారులో పట్టుకున్న వాహనం (ఫైల్)

చిట్యాల : మండలంలో అక్రమ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇస్తుంది. ఇదే అదనుగా చేసుకుంటున్న బియ్యం అక్రమ వ్యాపారులు గ్రామాల్లో కొంతమందిని పైలెట్‌గా పెట్టుకుంటున్నారు. ఆ గ్రామాల్లో ఎవరైనా నిఘా అధికారులు ఉన్నారా అని ఆరా తీసుకుంటూ వ్యాపారికి సమాచారం అందిస్తుంటాడు. అతనికి రోజుకు కూలీ మాదిరిగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ప్రజల వద్ద బియ్యం దళారులు కిలో రూ.10కి తీసుకొని వ్యాపారికి రూ.12 చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో ఆ బియ్యం వ్యాపారి ఒక చోట సమకూర్చుకుని వాటిని ఒకేసారి లారీలో లోడు చేసుకుని మహారాష్ట్రకు తరలిస్తున్నారు.

అధికారులకు తెలియదా ?

జిల్లా, మండల పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులకు అక్రమ బియ్యం రవాణా జరుగుతుందని తెలిసినా ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. దళారులు సంబంధిత అధికారులకు లక్షల్లో ముడుపులు చెల్లిస్తున్నారని సమాచారం. దీంతో అధికారులు ఏమి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆంతర్యం ఏమిటీ ?

రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని అనేక మార్లు పత్రికల్లో వచ్చినా, అధికారులకు సమాచారం ఇచ్చినా కనీసం ఏ అధికారి స్పందించి పట్టించుకున్న దాఖాలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో అంతర్యమేమిటని ముక్కున వేలేసుకుంటున్నారు.

కొంతమంది రేషన్‌షాపుల వద్దే విక్రయం

రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది. కొంత మంది నిరుపేద లబ్ధిదారులు రేషన్‌బియ్యం తీసుకొని వెళ్తుంటారు. మరి కొంతమంది రేషన్ షాపుల వద్దనే అమ్ముకుంటున్నారు. అలాగే రేషన్‌షాపులో తీసుకున్న బియ్యం అదే డీలర్ వద్ద ఉంచడంతో అక్కడే మాటు వేసి ఉన్న దళారులు లబ్ధిదారుడిలా బియ్యం తీసుకుని అక్రమంగా పోగు చేసుకుంటూ రాత్రి వేళలలో సరఫరా చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు రేషన్‌షాపుల వద్ద తనిఖీలు చేస్తేనే ఈ తతంగమంతా బయట పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా దళారి దందాను ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం



స్వామి వారికి నైవేద్యం తీసుకెళ్తున్న వెంకటేశ్ గౌడ్ దంపతులు, అయ్యప్పస్వాములు

కాటారం: స్థానిక ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ బుర్ర సుజారాణి- వెంకటేష్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. అంతకు ముందు వెంకటేష్‌గౌడ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ స్వాములతో కలిసి నైవేద్యం సమర్పించారు. అన్నదాత దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్‌గుప్త, కమిటీ చైర్మన్ బచ్చు ప్రకాశ్, గురుస్వాములు జక్కు మొగిలి, అయిత వెంకన్న, రామకృష్ణరావు, రంజిత్, అయ్యప్ప మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల: మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో నర్సింగ్ విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్‌గా బోధించేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడం జరుగుతుందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత శుక్రవారం తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ చేసిన ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు ఈ నెల 7 నుంచి 11వ తేదీ లోపు సంబంధిత సర్టిఫికెట్లతో విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మల్హర్: మండలంలోని మల్లారం కస్తూర్బా (కేజీబీవీ) పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరంలో సీఆర్‌టీ హిందీ, ఇంగ్లిష్, సోషల్ స్టడీస్, పీ.జీ.సీ.ఆర్‌టీ . నర్సింగ్‌లలో బోధించేందుకు తాత్కాలిక ప్రతిపాదికన గెస్ట్ లెక్చరర్‌గా పనిచేయడానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవి ఎస్‌ఓ కొండ్ర మహేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సింగ్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్, ఇంగ్లిష్, హిందీ, సోషల్ స్టడీస్ బోధించడానికి డిగ్రీతో పాటు బీఈడీ అర్హత కలిగిన మహిళలు ఈనెల 10లోపు కళాశాలలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. సీ.ఆర్.టీ ఇంగ్లిష్, హిందీ, సోషల్ స్టడీస్ వారికి రూ. 18వేలు, పీ.జీ.సీ.ఆర్.టీ. నర్సింగ్ బోధించే వారికి రూ.23 వేల వేతనం ఉంటుందని పేర్కొన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి



భూపాలపల్లి రూరల్ : పోచమ్మ గుడి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



రేగొండ : బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని కృష్ణకాలనీ నల్లపోచమ్మ గుడికి రూ.5 లక్షలు, సుభాష్‌కాలనీలోని రామాలయం గుడికి రూ.20 లక్షలు, పోచమ్మ గుడికి రూ.5 లక్షలతో అభివృద్ధి పలు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తున్నానని, మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. పోచమ్మ గుడికి భక్తులు వెళ్లేందుకు మహిళ సమాఖ్య బిల్డింగ్ ప్రక్క నుంచి 15 ఫీట్లు రోడ్డు వేయించాలని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో గుడి అవరణలో తాగునీటికోసం బోరు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, చల్లరి మమత కమలాకర్, ముంజంపల్లి మురళి, వార్డుల ఇన్‌చార్జ్‌లు పెద్ది పృథ్వీ, పుల్లా మహేష్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, మాజీ జెడ్పీటీసీ రాంబాబు, పోచమ్మ దేవాలమం కమిటీ నాయకులు రాజమొగిలి, బ్రహ్మారెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

రేగొండ: మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ ఆలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం తండా స్టేజీ నుంచి గణపురం మండలంలోని బుద్దారం వరకు రూ.15 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాండవుల గుట్టలు, బుగులోని గుట్టల అభివృద్ధికి, రామన్నగూడెం స్టేజీ నుంచి కోటంచ ఆలయం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్వేత, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా, మండల నాయకులు పున్నం రవి, మేకల భిక్షపతి, బానోతు రవిందర్, కోగిల క్రాంతి, స్వామి, బొజ్జం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉండాలి



నూతన అధ్యక్షుడు శంకర్‌కు కండువా కప్పుతున్న చంద్రమౌళి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగలు అందరు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాలలకు కొమ్ముకాస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటం చేయాలన్నారు. అందుకు మాదిగలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్డి శంకర్, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి మొగిలి, మహిళ మండల అధ్యక్షురాలిగా మట్టెవాడ సుమలతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నేరేళ్ల ఓదేలు, జేరుపోతుల ఓదేలు, శ్రీనివాస్, రమేశ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వాజేడు : శీతాకాలంలో వచ్చే వ్యాధులపై వి ద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్యాధికారి కొమరం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలను ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ శాలినిమిశ్రా ఆదేశాల మే రకు శుక్రవారం పరిశీలించారు. స్టాక్ రూమ్, వంట గదిని చూసిన ఆయన వంటలను రుచి చూశారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూసుకోవాలని వార్డెన్‌కు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడుతూ శీతాకాలం అప్రమత్తంగా ఉండాలని, దగ్గు, జలుబు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, అనూష, లఖాన్, ఏఎన్ఎమ్ తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో విద్యార్థి కులసంఘాలు, పలు కమిటీల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల దాస్యవిముక్తి కోసం అణగారిన వర్గాల కోసం ఆహర్నిశలు కృషిచేసిన మహనీయుడని పలువురు కొనియాడారు. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. –సాక్షి, నెట్‌వర్క్



కాటారం : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



చిట్యాల : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మల్లయ్య



మల్హర్ : తాడిచర్లలో..



కాళేశ్వరం: మాట్లాడుతున్న నాయకులు



టేకుమట్ల : పూలమాల వేస్తున్న నాయకులు



భూపాలపల్లి అర్బన్ : పూలమాల వేస్తున్న ఇన్‌చార్జ్ జీఎం వెంకటరామిరెడ్డి



రేగొండ : నివాళులర్పిస్తున్న నాయకులు



మొగుళ్లపల్లి : పూలమాల వేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు



భూపాలపల్లి రూరల్ : పూలమాల వేస్తున్న డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రవీందర్

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ : కొత్తపల్లిగోరిలో నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నేడు (శనివారం) రానున్నట్లు రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

టేకుమట్ల: ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ కుదుర్చుకుంటే కక్షిదారులిద్దరికి న్యాయం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం



పాటలతో అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్హర్: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారంలో భాగంగా శుక్రవారం తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారులు మండలంలోని కొయ్యూరు, వల్లెకుంట గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పైన సారధి సభ్యులు కళాజాత నిర్వహించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు కార్యక్రమం సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారులు పథకాలపై పాటలను పాడుతూ ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కతిక సారధి కళాకారులు ఓనపాకల కుమార్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, సెగ్గం శిరీష, జాడీ సుమలత, సురేందర్, రాధిక, స్వాతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు
- అమలు కాని హామీలకు శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలి



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న పుట్ట మధు

కాటారం: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నయవంచనకు గురిచేసి అధికారంలోకి వచ్చిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. అంతకముందు అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ ఆరు గ్యారంటీలు, 420 అంశాలతో మేనిఫెస్టో తయారు చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయలను దండుకుంటున్నారే తప్ప ఒక్క హామిని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలకు మేనోఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్‌బాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి, సొంత మండలానికి మంత్రి శ్రీధర్‌బాబు ఏం చేశారో చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్‌లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిపోయాయని పార్టీ నాయకులు చెపితేనే పోలీసులు ఫిర్యాదు తీసుకునే పరిస్థితుల్లో ఉన్నారని మధు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని వాటికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు భయపడవద్దని రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, నాయకులు జక్కు రాకేశ్, జోడు శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, జక్కు శ్రావణ్, ఊర వెంకటేశ్వరరావు, మండల లక్ష్మారెడ్డి, చీమల వంశీ, రమణ, శ్రీలక్ష్మిచౌదరి, మమత, బాలరాజు, సద్వలి తదితరులు పాల్గొన్నారు.

రెండో ఎస్సైకి ఘన వీడ్కోలు



ఎస్సై షాఖాన్‌ను సన్మానిస్తున్న సీఐ మల్లేష్

చిట్యాల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మూడేళ్లుగా విధులు నిర్వర్తించి రేగొండ సెకండ్ ఎస్సైగా బదిలీపై వెళ్తున్న ఎస్సై ఎండీ. షాఖాన్‌కు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావన్‌కుమార్, సిబ్బంది కలిసి శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎస్సై షాఖాన్ ఈతరం పోలీసులకు ఆదర్శప్రాయమని అన్నారు. అలాగే రాన్ను రోజుల్లో షాఖాన్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సమ్మిరెడ్డి, నవీన్, లాల్‌సింగ్, లింగన్న, నాగరాజు, సందీప్, శ్రీనివాస్, కోమల, మమత, లలిత, శ్రావణి, మొగిలి, ప్రసాద్ పాల్గొన్నారు.